నవభూమి
హైదరాబాద్
24 ఫిబ్రవరి,2025 సోమవారం|పేజిలు:10
www.epaper.navabhoomi.in



# వేగవంతంగా బిటిపిఎస్ పెండింగ్ పనులు పూర్తి

- నిర్దిష్ట గడువులోగా పనుల్లో వేగం పెంచడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసి టార్గెట్ విధించాలి
- సాంకేతిక సమస్యల సత్వర పరిష్కారానికి వేగవంతంగా విద్యుత్తు ఉత్పత్తి పునరుద్దరణ
- భద్రాద్రి పవర్ ప్లాంటులో నాన్ టెక్నికల్ ఉద్యోగాలకు స్థానికులకు అవకాశం





**హైదరాబాద్, ఫిబ్రవరి 23, నవభూమి ప్రతినిధి:-** భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు జెన్కో అధికారులను ఆదేశించారు. ఆదివారం ప్రజాభవన్లో భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం అభివృద్ధి పురోగతి పనులపై జెన్కో అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్షించారు. ఈ సమావేశానికి ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా హాజరయ్యారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బిహెచ్ఎల్ కంపెనీ వారు అగ్రిమెంట్ ప్రకారం చేయాల్సిన ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ పెండింగ్ పనులను పూర్తి చేయడానికి నిర్దిష్ట గడువు నిర్దేశించి దానికి అనుగుణంగా పనులు చేయించాలని అధికారులకు సూచించారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ యూనిట్-1 ఉత్పత్తికి సంబంధించి కాలిపోయిన జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల గురించి ఆరా తీశారు. మరమత్తు పనులు చేయడానికి టెండర్ పిలిచామని, పనులు పురోగతిలో ఉన్నాయని చీఫ్ ఇంజనీర్ పి.వి శ్రీనివాస్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఇలాంటి సంఘటన మళ్లీ పునరావృతమైనప్పుడు విద్యుత్తు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఉండడానికి స్పేర్ గా జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరొక్కొటి కొనుగోలు చేస్తున్నామని, దీనికి కూడా టెండర్ పిలిచినట్లు చెప్పారు. ఎలక్ట్రికల్, మెకానికల్ కు సంబంధించిన అదనపు పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. జెన్కో పరిధిలోని విద్యుత్తు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలతో ఏదైనా సంఘటన జరిగి ఉత్పత్తి నిలిచిపోతే వీలైనంత తొందరగా పునరుద్ధరణ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడానికి డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ అధికారులతో త్రి సభ్య కమిటీ వేయాలని ఆదేశించారు. విద్యుత్తు ఉత్పత్తిలో తలెత్తిన సాంకేతిక సమస్యను పరిష్కరించడానికి తీసుకోవలసిన అన్ని చర్యల గురించి త్రీ మెన్ కమిటీ నిర్దిష్ట గడువులోగా సమీక్షించి తగిన నివేదికను బోర్డుకు సమర్పించాలని, ఆ తర్వాత బోర్డు నుంచి అనుమతి తీసుకొని విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి చేసి సంస్థకు నష్టం రాకుండా దోహదపడాలన్నారు. సరైన నిర్ణయం సకాలంలో తీసుకునే విషయంలో ఆలస్యం కాకుండాత్రి సభ్య కమిటీ ఉపయోగపడుతుందని వివరించారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి బి.హెచ్.ఈ.ఎల్ వారు చేయాల్సిన పెండింగ్ పనులు, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు ప్లాంటు పనితీరు, వర్షాకాలంలో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణ పనులు, సింగరేణి మైనింగ్ నుంచి భద్రాద్రి పవర్ ప్లాంట్ వరకు బొగ్గు రవాణా చేయడానికి ఏర్పాటు చేస్తున్న రైల్వే లైన్ పనులు, సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పవర్ ప్లాంట్ కు సంబంధించి బిహెచ్ఇఎల్ వారు చేయాల్సిన పెండింగ్ మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ పనుల్లో తప్పనిసరిగా వారు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. వర్షాకాలం సీజన్లో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు తడి బొగ్గుతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం వల్ల సంస్థకు నష్టం వస్తుందని అధికారులు పేర్కొనడంతో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణి మైనింగ్ ప్లాంట్ మణుగూరు నుంచి భద్రాద్రి, థర్మల్ పవర్ స్టేషన్ ప్లాంట్ వరకు కొనసాగుతున్న రైల్వే లైన్ నిర్మాణ పనుల పురోగతి గురించి ఆరా తీశారు. 18.67 కిలోమీటర్ల పొడవునా రైల్వే లైన్ నిర్మాణ పనులకు 201.30 ఎకరాలు భూసేకరణ జరుగుతుందన్నారు. రైల్వే లైన్ పనుల్లో వేగం పెంచడానికి ప్రతి వారం సమీక్ష జరపడంతో పాటు క్యాలెండర్ ఫిక్స్ చేసి పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మరియు సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనుల వేగం పెంచాడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసి టార్గెట్ విధించాలని సూచించారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రంలో ఏ చిన్న సంఘటన జరిగిన పవర్ ప్లాంటు ఛీఫ్ ఇంజనీర్ పూర్తి బాధ్యత వహించాలని, వెంటనే ఆ విషయాన్ని తనతో పాటు సీఎండి దృష్టికి తీసుకురావాలన్నరు. ఈ విషయంలో ఆలసత్వం వహిస్తే చర్యలుంటాయన్నారు. పవర్ ప్లాంటులో పని చేయడానికి కావాల్సిన నాన్ టెక్నికల్ కార్మికులను ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా స్థానిక గిరిజనులను నియామకం చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు ఉత్పత్తికి వాడుతున్న బొగ్గు ద్వారా వస్తున్న బూడిదను వినియోగంలోకి తీసుకురావాడానికి ఆలోచన చేస్తున్నట్టు వివరించారు. స్థానికి ట్రైబల్ యువతను స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించడానికి బూడిదతో ఇటుకలు తయారు చేయించే యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపత్యంలో బూడిదతో ఇటుకలు తయారు చేసుకునే యువతకు మంచి లాభం చేకూరుతుందన్నారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి సంబంధించి త్రి-డి వాక్ వే మోడల్ తయారు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెన్కో డైరెక్టర్లు ఆజయ్, సచ్చిదానంధం, లక్ష్మయ్య, ఛీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రావు, రత్నాకర్ రావు, పి.వి శ్రీనివాస్, జేవాకూమార్, రాంప్రసాద్ పాల్గొన్నారు

# యూరియా కొరత లేదు

- రాష్ట్రంలో యూరియా కొరత లేదు
- రైతులు ఆందోళన పడవద్దు- మంత్రి తుమ్మల
- వ్యవసాయాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్, ఫిబ్రవరి 23, నవభూమి ప్రతినిధి:-** ఈ వారంలో 81,800 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా %-% మంత్రి తుమ్మల రాష్ట్రంలో యూరియా కొరతలేదని, రైతుల ఆందోళనకు గురికావద్దని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. వ్యవసాయాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ఈ వారంలో రాష్ట్రానికి మరో 81,800 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రానుందని తెలిపారు. గత యాసంగిలో రైతులు ఫిబ్రవరి 20 నాటికి 6.9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు చేయగా, ఈ సారి 8.80 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని, గత సంవత్సరం ఫిబ్రవరిలో 1.99 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే, ఈ సంవత్సరం ఫిబ్రవరి 20 నాటికి 2.59 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వము నుండి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సిఉండగా, రాష్ట్రానికి 6.81 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని, కేంద్రంతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, ఎప్పటికప్పుడు పరిస్థితులు వివరిస్తున్నా, రాష్ట్రానికి కేటాయించిన దానిలో 1.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా పంపినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే మార్క్ ఫెడ్ వద్ద ఉంచిన 3.08 లక్షల మెట్రిక్ టన్నులతో అవసరం మేరకు అన్ని జిల్లాలకు సరఫరా చేస్తూ ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే మా అధికారులు కేంద్ర అధికారులను కలవడం జరిగిందని, తాను ప్రత్యక్షంగా సంబంధిత మంత్రివర్యులకు లేఖల ద్వారా మా రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను వెంటనే సరఫరా చేయాల్సిందిగా కోరడం జరిగిందని తెలిపారు.

రాష్ట్రానికి సంబంధించిన బిజెపి పెద్దలు కూడా ఈ విషయంలో విమర్శలు మాని మన రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను వెంటనే సరఫరా చేసేలా తమ వంతు కృషి చేస్తే బాగుంటుందని, పెరిగిన విస్తీర్ణం వినియోగం దృష్ట్యా రైతుల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని తమ వంతు బాధ్యత తీస్కొని, రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు మద్ధతు అందిస్తే మంచిదని హితవు పలికారు.. ఇప్పటికే ఢిల్లీకి వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్రానికి కేటాయించిన యూరియా వెంటనే సరఫరా చెయ్యాలని కోరడం జరిగిందన్నారు.

గత యాసంగిలో సాగైన పంటల విస్తీర్ణంతో పోల్చుకుంటే, ఈ సారి నీటి వనరులు, భూగర్భ జలాలు పుష్కలంగా ఉండటం తో ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటల విస్తీర్ణంలో 5 నుండి 10 శాతం వరకు వృద్ధి నమోదైనట్టు, యూరియా వాడకం కూడా గతంతో పోల్చుకుంటే ఇప్పటికే 1.9 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా వినియోగించినట్టు మంత్రి తెలిపారు.

ఐనప్పటికి రాష్ట్ర ప్రభుత్వము పంటకాలం ప్రారంభం నుండే నిత్యం సమీక్షించుకుంటూ, రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సరిపడ యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకున్నామని, వెస్సెల్స్ కానీ, రైల్వే కానీ రావడంలో ఎక్కడైనా, ఏదైనా జిల్లాకు ఆలస్యమైతే వెంటనే పొరుగుజిల్లాల నుండి తరలిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 1.29 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఫిబ్రవరి 22న 3 %తీఘనివం%, 23న 7 , 24న 4 , 25న 7 , 26న 4 , 27న 5 %తీఘనివం%, 28న 4 %తీఘనివం% మొత్తం 81,800 మెట్రిక్ టన్నులు ఈ వారంలో సరఫరా అవుతుందని తెలియజేశారు. అధికారులు యూరియా సరఫరా విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, కృత్రిమంగా ఎవరైనా కొరత సృష్టించినా, అధిక ధరలకు అమ్మినా కఠిన చర్యలు తీసుకోవల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించడం జరిగింది.

## జెవివి వైద్య శిబిరానికి విశేష స్పందన



**కాప్రా,ఫిబ్రవరి23,(నవభూమి న్యూస్):** జన విజ్ఞాన వేదిక కాప్రా, కీసర, మల్కాజిగిరి మండల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద శిబిరానికి విశేష స్పందన లభించిందని జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం చక్రిపురంలోని చక్రి విద్యానికేతన్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 114వ బిపి, షుగర్ వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు సుమారుగా 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. బార్డ్ ఫ్లూ, ఎండాకాలం వస్తునందున ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉండడం, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిరంతరం వైద్య సేవలు నిర్వహిస్తున్న వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి మేడ్చల్ జిల్లా కోశాధికారి జెన్నీ, నాయకులు వెంకట్ రమణ, శేషు, శ్రావణి కుమార్, శివ శంకర్ రెడ్డి, సోమయ్య చారి, శివప్రసాద్, మధు, మురళీమోహన్, ప్రభాకర్ మెడికల్ క్యాంప్ ఆర్గనైజర్ కర్ణాకర్ రెడ్డి, డాక్టర్లు విద్యాసాగర్, జయరాజ్, దేవిక తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి వెళ్లే రోడ్డు రిపేర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, నవభూమి ప్రతినిది:**–మెహదీపట్నం నుంచి నాంపల్లి వెళ్లే రోడ్డు రిపేర్ తో అధ్వాన స్థితికి చేరుకుంది కేబుల్ పనుల రిపేర్ చాలా జరుగుతుంది మెహీ దిపట్నం నుంచి నాంపల్లి వెళ్లాలంటే పాదచర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు వాళ్ళు మార్లు అధికారుల ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ద్విచక్ర వాహనదారులు తెలిపారు కాంట్రాక్టర్ రోడ్డును పనులకోసం తవ్వి తర్వాత మధ్యలో వదిలేసి ఎటుచూసిన కంకర తేలి మనకు దర్శనమిస్తుంది పాదా చారులు ఇబ్బందులు పడుతున్న స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఆటో వాళ్ళు అదే రోడ్ గుంట వెళ్తూ నా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అంటూనే ఈ రోడ్డు రిపేరు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారుల స్పందించి కాంట్రాక్టర్ పిలిచి తొవ్విన పనులను పూర్తి చేయడానికి ఆదేశాలు జారీ చేయాలని పలువురు కోరుతున్నారు అదే రోడ్డులో రెండు చోట్ల రోడ్డును గుంతలు పూడ్చకుండానే ఆ విధంగా వదిలేసి వెళ్లారని పలువురు ఆరోపిస్తున్నారు తక్షణమే రోడ్డు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

## పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా జాబ్ క్యాలెండర్

### ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్‌లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, నవ భూమి ప్రతినిధి:**–రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ కు అనుగుణంగా జాబ్ రిక్రూట్మెంట్ క్యాలెండర్ ను అమలు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు. ఆదివారం ప్రజా భవన్ లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నేతలు డిప్యూటీ సీఎం కలిసిన సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు. రామగుండంలో 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్రాన్ని 100 జెన్కో ఆధ్వర్యంలో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల డిప్యూటీ సీఎంకు అసిస్టెంట్ ఇంజనీర్లు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జెన్కోలో అక్టోబర్ 2024 లో ఇచ్చిన ఏఈ పదోన్నతులకు పోస్టింగ్ ఉత్తరువుల ఇవ్వాలని, టీజీ ట్రాన్స్కో మరియు డిస్కం కంపెనీలలో నియామకాలు పదోన్నతుల అంశాలను వారు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అసిస్టెంట్ ఇంజనీర్ల విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం స్పందిస్తూ ఇటీవల ఇచ్చిన పదోన్నతుల గురించి త్వరలోనే ఉత్తర్వులు వచ్చేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ ఉద్యోగులందరూ తెలంగాణలో ప్రజలకు ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా తీవ్రంగా శ్రమించాలని, విద్యుత్ సంస్థలో ఉద్యోగం సేవా భావనతో కూడినదని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి బట్టు హరీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, ఏఈలు యాదగిరి, సమీర్, పిల్లి రాజు, అనిల్ రెడ్డి, నాగరాజు, అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ అల్వాల్ శ్రీ సీతారామచంద్రస్వామి

# ఆలయ గోపుర పూజలు ప్రారంభం






**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 23 :**–అతి పురాతనమైన శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం పాత అల్వాల్లో దేవాలయ రాజగోపుర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఆదివారం సాయంత్రం అంకురార్పల తో మొదలైంది 23వ తారీకు ఆదివారం నుండి 26 ఫిబ్రవరి బుధవారం వరకు ఉంటుందని ఆలయ ట్రస్ట్ మరియు అర్చకులు తెలియపరిచారు చారిత్రాత్మకమైన సుమారు 400 సంవత్సరంల కిందట నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాల భాగంగా వైభవం చాటే విధంగా దేవాలయ మహా రాజ గోపురం నిర్మాణం చేయడం జరిగిందని, ఆ రాజగోపాల ప్రతిష్టను కుంభ ప్రోక్షణమును శ్రీ దండి చిన్న రామానుజ జీయర్ స్వామి కరకమలంల చేత ప్రాణ ప్రతిష్ట కుంభ ప్రోక్షణ మహోత్సవము జరుగుతుందని అల్వాల్ భక్తులు ప్రజలందరూ పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో యజ్ఞా చార్యులు లక్ష్మణాచార్యులు ఆలయ ట్రస్ట్ సభ్యులు పరంధామ రంగారావు , నాగన్న, తిరుపతిరావు, సీతారామరావు , చలపతిరావు, చంద్ర ప్రకాష్ రావు, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యం కోసమే జ్ఞానమాల

■ సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు







**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 23 :** సామాజిక చైతన్యం కోసమే జ్ఞనామాల కార్యక్రమం చేపడుతున్నామని సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు చెప్పారు ఆదివారం లోతుకుంటలో 103 వ వారం నానమాల కార్యక్రమంలో పాల్గొని విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు . నేటి ఆధునిక ప్రపంచంలో మానవ సంబంధాలు సామాజిక న్యాయానికి దూరమవుతున్నాయని ఆయన చెప్పారు. గతంలో ప్రతి బస్తీలో కాలనీలలో యువజన సంఘాలు సంఘాలు భక్తజన మండలి లాంటి సంస్థలు ఉండేవని దీని ద్వారా సమాజంలో జరుగుతున్న అనేక అంశాలపై చర్చ జరిగేదని ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని ఆయన చెప్పారు . ప్రతి ఆదివారం సామాజిక న్యాయం కోసమే జ్ఞానమాల కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు . కార్యక్రమంలో సీనియర్ సభ్యులు అనంతరాజ్ పాల్గొన్నారు యాప్రాల్ లో 61 వ వారం జ్ఞాన మాల ఆదివారము యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి 61వ జ్ఞానమాల సమర్పించడంమైనది ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు చైర్మన్ వై పెంటయ్య ,బుర్క కృష్ణ, వై . నర్సింగ్ రావు, ఏం .యాదగిరి, సంఘ సభ్యులు క్యాషియర్ కే బాలయ్య, సూర్య కుమార్, మాణిక్ రాజ్ ,ప్రవీణ్ కుమార్, ఆకుల శివకుమార్, గాలం కృష్ణ. ఎం రాజు, బిక్షపతి, రాము, గాలం శ్రీలత అరుణ హేమలత మాధవి నవనీత మున్నగు మహిళా నాయకులు పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వారికి అంబేద్కర్ సంఘము నుండి ధన్యవాదములు తెలియజేసారు కౌకూర్ లో 57 వ వారం జ్ఞాన మాల ఆదివారం మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో. జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 57 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మహిళా నాయకురాలు శ్రీమతి హెచ్ మంగా. జి నాగమణి. మహనీయులకు పూలమాల అలంకరణ చేయగా. దళిత రత్న పోతరాజు శ్రీనివాస్. (జేబీఎస్) ఉపాధ్యక్షుడు గుమ్మడి బాల్ నరసింహ. రవి కామ్లే.తుమ్ముల నర్సింగరావు. పిఎస్ దత్త స్వరూప్. మొదలగువారు యొక్క కార్యక్రమంలో పాల్గొని మహనీయులకు జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు.

# సువర్ణ యంత్ర విగ్రహా ధ్వజ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి :**–స్వర్ణ పోచమ్మ ఎల్లమ్మ మల్లన్న దేవాలయ ప్రారంభోత్సవం 23 ఫిబ్రవరి ఉదయం 7 గంటల 55 నిమిషాలకు ఘనంగా నిర్వహించినారు ఆలయ చైర్మన్ కప్పెర కృష్ణారావు వైస్ చైర్మన్ సుందరగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ సరూర్నగర్ చెరుకు తోట కాలనీలో పోచమ్మ బస్తి వద్ద నిర్మించబడుతున్న ఈ ఆలయం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని కోరిన కోరికలు నెరవేరుతాయని అన్నారు త్రిమూర్తుల దేవతలను విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించినారు భక్తులు అధిక సంఖ్యలో వచ్చేసి దేవతలను దర్శనం చేసుకుని దేవతలకు పండ్లుపలహారాలు ప్రసాదాలు హారతులు ఇచ్చి ప్రజలకు అందించారు దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు దేశం సుభిక్షంగా ఉండాలని సకల పంటలు పండి అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ ముక్కోటి దేవతలను శరణు వేడుతూ అంతా మంచి జరగాలని ఈ సందర్భంగా అన్నారు



# విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న బిజెపి నాయకులు బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలో లెనిన్ నగర్లో శివాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఇందిరానగర్లో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం మరియు బాలయ్య నగర్ లో రేణుక ఎల్లమ్మ జాతర లో లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో సాయి విగ్నేష్ శివ ఈశ్వర్ దత్తు తారా సింగ్ రామ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరేష్ గౌడ్ పాల్గొన్నారు.







# లోటస్ ప్లే స్కూల్ యాన్యువల్ డే మ్యూజికల్ నైట్ ప్రోగ్రాంలో టిపిసిసి కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి






**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)**నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల మల్లారెడ్డి నగర్ లో లోటస్ ప్లే స్కూల్ యాన్యువల్ డే మ్యూజికల్ నైట్ పాల్గొనడం జరిగినది. వారు ఈ ప్రోగ్రామ్ ని ఇంత బాగా ఆర్గనైజ్ చేసిన లోటస్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ శ్యామ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ మంచి ఎథిక్స్ , యాక్టివిటీస్ ,కల్చరల్ ఆక్టివిటీస్ , ఎడ్యుకేషన్ తో రన్ చేస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించడం జరిగినది

# అత్యంత వైభవంగా యాదగిరిగుట్ట

## ప్రధాన ఆలయం దివ్య విమాన స్వర్ణ గోపుర ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, నవభూమి ప్రతినిధి-** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయం దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఉదయం 11 54 నిమిషాలకు ప్రారంభించారు. ఆగమశాస్త్ర ప్రకారం జరిగిన ఈ స్వర్ణ తాపడం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎంపీలు, ఎమ్మెల్యేలు, మఠాధిపతులు, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కరరావు తో సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు . ఈ రోజు ఉదయం11.54 గంటలకు మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్సవంలో ముఖ్యమంత్రితో సహ పలువురు ప్రముఖులు పాల్గొన్న ఈ స్వర్ణ విమాన గోపురం దేశంలోనే ఎత్తైనది గా రికార్డు నెలకొంది. 50.5 అడుగుల ఎత్తు%ౌ%10,759 చదరపు అడుగుల వైశాల్యం. 68 కిలోల బంగారం, 3.90 కోట్ల ఖర్చు. ఉదయం 11.54 గంటలకు మూలా నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తాన శ్రీసుదర్శన లక్ష్మీనరసింహ స్వామివారికి గోపురాన్ని అంకితం చేశారు. వానమామలై మఠం 31వ పీఠాధిపతులు రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు.













# అధ్వాన్నంగా తయారైన ఉద్యానవనాలు

- శేరిలింగంపల్లి ఇంచార్జి డాక్టర్ మాధవ రెడ్డి
- జనసేన ఆధ్వర్యంలో మైత్రీ నగర్ పార్క్ పరిశీలన





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 23:** అధికారుల అలసత్వం, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల ఉద్యానవనాలు అధ్వాన్నంగా తయారైనాయని జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ కొత్త మాధవ రెడ్డి విమర్శించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై జనసేన పార్టీ అధ్యక్షుడు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన "నమస్తే శేరిలింగంపల్లి" కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ పార్కును సందర్శించి కాలనీవాసులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవ రెడ్డి మాట్లాడుతూ పార్కులు చెత్త చెదారంతో నిండిపోయి డంపింగ్ యార్డులా తయారయ్యాయని ఆరోపించారు. నిరుపయోగంగా మారిన పార్కుతో స్థానికులు దోమలతో ఇబ్బంది పడడమే కాకుండా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్కుల అభివృద్ధిపై జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక కార్పొరేటర్ దృష్టి పెట్టాలని డాక్టర్ మాధవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నిరంజన్, బి.అరుణ్ కుమార్, ఉలిసి శ్రీనివాస్ రావు, సుధాకర్, హరి నాయక్, వివిధ డివిజన్ల కో ఆర్డినేటర్లు, నాయకులు, జన సైనికులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

# శివలింగం ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్

**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలో పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో ప్రసన్న ఆంజనేయ ఆలయ ప్రాంగణంలో ఆలయం కమిటి ఆద్వర్యంలోఏర్పాటు చేసిన శివలింగం ప్రతిష్టాపన కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొనిప్రత్యే పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపాలిటీ బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ,శంభీపూర్ కృష్ణ ఆలయం కమిటి అధ్యక్షులు గోపాల్ రెడ్డి , కుంటి నాగరాజు , సుధాకర్ రెడ్డి , జక్కుల శ్రీనివాస్ నల్తూరి కృష్ణ , శ్రీనివాస్ గౌడ్ , అర్కల జీతయ్య , తిరుమలేష్ , చౌటి మురళి, అశోక్, లక్ష్మణ్, ఈశ్వర్, ప్రజలు, పాల్గొన్నారు









# యాక్షన్ కమిటీ తొలి విజయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, నవ భూమి ప్రతినిధి:**–సారధిలో ఉద్యోగాల సాధనకై ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి ని కలిసే ఆలోచనతో అదేవిధంగా మానవత్వ హృదయంతో నిరుద్యోగ ఉద్యమ కళాకారులు చేపట్టిన ఖమ్మం వరద బాధితుల విరాళాల సేకరణ డబ్బుల విషయంలో అనేక ఆరోపణలకు అపోహలకు నిన్నటితో తెరదించడం జరిగింది.. నాంపల్లి లో ఈనెల 20వ తారీకు జరిగిన జిల్లా ఇన్చార్జిల సమావేశంలో తీసుకున్న తీర్మానాలలో రెండవ అంశం అయిన విరాళాల సేకరణ డబ్బుల విషయంలో యాక్షన్ కమిటీ అనోవోజు వెంకన్న ని సంప్రదించి డబ్బుల విషయం అడగడం విచారించడం జరిగింది. ఈ విషయములో అను వోజు వెంకటేశం సానుకూలంగా స్పందించి,ఖమ్మం వరద బాధితుల విరాళాల సేకరణ డబ్బులు 2,50,000 రూపాయల డిడి తీయడం జరిగింది. మిగిలిన డబ్బులు నా వద్దనే ఉన్నాయి అని అన్నాడు. నేను ఏ ఒక్క రూపాయి కూడా నా సొంత ఖర్చుల కొరకు వాడుకోలేదు మీకు ఏమైనా సందేహాలు ఉంటే హుస్నాబాద్ గాయత్రి బ్యాంక్ కు రండి మేనేజర్ తో మాట్లాడదాం.. అనగానే... తదుపరి యాక్షన్ కమిటీ గాయత్రి బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ తో ఫోన్లో సంభాషించి అడగగా మీరు బ్యాంకు వద్దకు రండి అని తెలిపారు. హుటాహుటిన హుస్నాబాద్ కు – యాక్షన్ కమిటీ 21-2-2025 న మధ్యాహ్నం మూడు గంటలకు హుస్నాబాద్ గాయత్రి బ్యాంకుకు చేరుకొని బ్యాంకు మేనేజర్ తో అన్వోజు వెంకటేశం అన్న తో కలిసి బ్యాంకుకు వెళ్లి విరాళాల సేకరణలో తీసినటువంటి డిడి విషయమై చర్చించగా చాలాసేపు రిక్వెస్ట్ చేయగా వారు వారిపై అధికారులతో చర్చించి సాయంత్రం ఐదు గంటలకు వారి దగ్గర నుంచి పై అధికారుల ద్వారా విషయం తెలుసుకున్న తర్వాత రెండు లక్షల 50 వేల రూపాయలను తిరిగి అన్వోజు వెంకటేశం అన్న అకౌంట్కు జమ చేయడం జరిగింది. దీనిపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ గాయత్రి బ్యాంకు మేనేజర్ రామకృష్ణ గారిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. కళా కారులారా యొక్క కష్టం వృధాగా పోలేదు కావున మన డబ్బులు మన వద్దనే ఉన్నాయి అని తెలియ పరుస్తున్నాము.. అన్వోజు వెంకన్న కూడా డబ్బుల విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయలేదు.. అణువోజు వెంకన్న పై డబ్బుల విషయంలో చేసిన ఆరోపణలు అనుమానాలు అవాస్తవమని అని యాక్షన్ కమిటీ నిర్ధారించడం జరిగింది. ఇట్టి డబ్బులు భవిష్యత్ కార్యాచరణ లో భాగంగా మనం చేసుకునే అటువంటి కార్యక్రమాలకు వాడుకోవడానికి అవకాశం ఉంది.. ప్రతి రూపాయి లెక్కతో సహా ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా 33 జిల్లా ల మెజారిటీ సభ్యుల ఇన్చార్జిల తీర్మానాలతో ఖర్చు చేయడం జరుగుతుంది. దీనిని అందరూ ఏకీభవిస్తూ ఉద్యోగాల సాధనకై భవిష్యత్తు కార్యాచరణకు అందరూ సహకరించి మద్దతు తెలపాలని యాక్షన్ కమిటీ కోరుతా ఉంది...

# డీజీపీ జితేందర్‌ను కలిసి బీఆర్ఎస్ నేతలు వినతి పత్రం

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, నవభూమి ప్రతినిధి.**మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు కు సంబంధించిన కేసులో చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన డీసీపీ విజయ్ కుమార్ ,ఏసీపీ మోహన్ కుమార్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీజీపీ జితేందర్‌ను కలిసి బీ ఆర్ ఎస్ నేతలు వినతి పత్రం సమర్పించారు .అనంతరం మీడియా తో మాట్లాడారు ఎమ్మెల్యే ముఠా గోపాల్ బీఆర్ఎస్ లో కీలకంగా గా ఉన్న నాయకులపై కేసులు పెట్టి అరెస్ట్ చేసే ప్రయత్నంలో భాగమే హరీష్ రావుపై కుట్ర చక్రధర్ గౌడ్ ఇచ్చిన తప్పుడు ఫిర్యా దు తో హరీష్ రావును సతాయించాలనే ప్రయత్నం చేస్తున్న పోలీసులు. ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. బీ ఆర్ ఎస్ నేత దాసోజు శ్రవణ్. ప్రజాపాలన పేరిట అధికారంలోకి వచ్చి రాజ్యాంగ సూత్రాలను తుంగలో తొక్కుతూ రేవంత్ రెడ్డి కొంత మంది పోలీసులను పాలేగాళ్ళ లాగా మార్చుకొని బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై కేసులు పెట్టి అణిచివేసే కుట్ర చేస్తున్నాడు. 7సార్లు ఎమ్మెల్యేగా, ప్రజల మనిషిగా పేరున్న హరీష్ రావు పై ఒక క్రిమినల్ రికార్డ్ ఉన్న వ్యక్తి ఇచ్చిన కంప్లైంట్ ని రేవంత్ రెడ్డి శిఖండి లా పెట్టుకుని హరీష్ రావును ఫోన్ టాపింగ్ కేసు లో జెల్లో పెట్టాలని కుట్రపూరితంగా ప్రయత్నం చేస్తున్నాడు. ఫోన్ టాపింగ్ కేసు లో అరెస్ట్ అయిన వంశీ కృష్ణ అనే వ్యక్తిని హరీష్ రావు పేరు చెప్తావా లేకపోతే చస్తావా అని డీసీపీ విజయ్ కుమార్ ,ఏసీపీ మోహన్ కుమార్ బెదిరించడం దుర్మార్గం. ఖమ్మంలో దాడి జరిగితే కేసు పెట్టండి అంటే ఉల్టా హరీష్ రావు పైనే కేసు పెట్టి అణిచివేసే కుట్ర చేశారు . సాక్షులను బెదిరించి రేవంత్ రెడ్డి చేతిలో పోలీసు అధికారులు కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్నారు. పార్టీలు వస్తాయి పోతాయి..అధికారం ఉంటది పోతది.. కానీ రాజ్యాంగం, పోలీసులు శాశ్వతం. ఒకప్పుడు తెలంగాణాలో ఫ్రెండ్లీ పోలిసు అని గర్వపడేవాళ్ళం కానీ ఇవ్వాళ రేవంత్ రెడ్డికి ప్రైవేట్ ఆర్మీ లెక్క కొందరు పోలీసులు పనిచేస్తున్నారు .ప్రతిపక్షం గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఎంత అణిచివేస్తావో అంత ఉవ్వెత్తున పై లేస్తది బీఆర్ఎస్ పార్టీ. కే టీ ఆర్ , హరీష్ రావులపై అక్రమంగా కేసులు బనాయించాలని చూస్తే వచ్చే రోజుల్లో మీరు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తది. పోలీసులు ఇదే విధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే గవర్నర్ కు పిర్యాదు చేస్తాం



.డి ఓ పి టి ని ఆశ్రయిస్తాం .హ్యూమన్ రైట్స్ కమిషన్ కు పోతాం .మీ ఉద్యోగాలు పోతాయి జాగ్రత్త దమ్ముంటే దొంగలను పట్టుకోండి, క్రిమినల్స్ ని పట్టుకోండి కానీ ప్రజల కోసం కొట్లాడుతున్న ప్రజల గొంతులకపైనా ,హరీష్ రావు పైన తప్పుడు కేసు పెట్టాలని ప్రయత్నం చేస్తే తస్మాత్ జాగ్రత్త.. తగిన మూల్యం మీరు చెల్లించుకుంటారు. ...ఇది తప్పుడు కేసు ఇన్వెస్టిగేషన్ ఆపేయాలని హైకోర్ట్ చెప్పాక కూడా పోలీసులు రేవంత్ రెడ్డికి తొత్తుల లాగా వ్యవహరిస్తూ చట్టానికి వ్యతిరేకంగా పాల్పడటం నేరం డీజీపీ కి విజయ్ కుమార్, మోహన్ కుమార్ పైన ఇతర అధికారులపైన కంప్లైంట్ ఇచ్చాము సానుకూలంగా స్పందించారు. ఒకవేళ ఇక్కడ న్యాయం జరగకపోతే గవర్నర్ దగరికి వెళ్తాము, అక్కడ కాకపోతే నేషనల్ హ్యూమన్ రైట్స్ ని ఆశ్రయిస్తాం .మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ...కే టీ ఆర్ , హరీష్ రావులు తన పాలనను చీల్చి చెండాడుతున్నారని వీరిని భయపెడితే, నిర్బంధిస్తే ఇక నాకు ఎదురు ఉండదు అనే భ్రమలో రేవంత్ రెడ్డి బ్రతుకుతున్నారు. ,ఎంత మందిమీద కేసులు పెట్టిన మేము అదిరేది లేదు బెదిరేది లేదు. మీ అరాచకాలన్నిటిని ఎండగడుతాం. (డీజేపీ ని కలిసిన వారిలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ,మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ ,దేవీ ప్రసాద్ ,ఎర్రోళ్ల శ్రీనివాస్ ,రాజీవ్ సాగర్ ,పల్లె రవికుమార్ ,బీ ఆర్ ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు కళ్యాణ్ రావు ,లలితా రెడ్డి తదితరులు ఉన్నారు )

# మన ఆలోచన ఆధ్వర్యంలో ఘనంగా సంత్ గాడ్గే 150వ జయంతి ఉత్సవాలు

## ■ కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి:**–నాగోల్‌లో మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో పెద్దవూర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంత్ గాడ్గే స్వచ్ఛభారత్ పితామహుడు అని చరిత్రలో పరిశుభ్రతే దైవమని తొలి సంఘసంస్కర్త అని చీపుర్లతో వీధులన్నీ కీర్తించిన మతిష్కాలని శుభ్రం చేసిన వాగ్గేయకారుడు సంత్ గాడ్గే బాబా అని ఈ సందర్భంగా అన్నారు గుడికి బదులు బడిలో ఆధ్యాత్మికత వెతికి నాడని అంబేద్కర్ దేవుడు అన్న దాక్షకుడని సామాజిక న్యాయం కోసం పరితపించిన సంఘ విప్లవకారుడు సమస్త ఛందసాలను హేతుతో ఖండించిన సాధువు అని అన్నారు ప్రకృతిని కాపాడుకోవాలని చెప్పిన పర్యావరణ వాది జీవితాన్ని సమాజాన్ని అర్పించిన సర్వసంగ పరిత్యాగి సంత్ గాడ్గే బాబా అని ఈ సందర్భంగా అన్నారు ఆయన జీవిత చరిత్ర నేటి రేపటి యువతరానికి ఒక స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పూస నరసింహ బెస్త , రేవల్లి నరేష్ , గౌరీ పుష్పలత రత్నం , శ్రీనివాస్ అడ్వకేట్ వినయ్ కుమార్ రజక బచాబోయిన శ్రీనివాస్, అందేపాటి రమేష్, వేముల కొండల్ వేముల రమేష్ , బీసీ సంఘం ముఖ్య నాయకులు కార్యకర్తలుమరియు రజక సంఘం ముఖ్య నాయకులు, పాల్గొనడం జరిగింది.



# శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 21వ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి** నియోజకవర్గం పరిధిలోని బాలయ్య నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 21వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

ఒగ్గు కళాకారుల సంగీత వాయిద్యాల మధ్య అగ్నిగుండం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం నియోజవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరారు. అమ్మవారి 21వ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ ప్రెసిడెంట్ నగేష్, ఆలయ కమిటీ అధ్యక్షులు శ్యాంసుందర్, గంగారాం, ప్రేమ్ కుమార్, బాలాజీ, చిన్న, నాగరాజు, హన్మంత్, బుచ్చిరెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, షాకీర్, కృష్ణ యాదవ్, తాఫిక్, చోటు, భక్తులతో పాటు పాల్గొన్నారు







# ముత్యాలమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొన్న డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్

**కుత్బుల్లాపూర్-ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం సురారం డివిజన్ పరిధిలోని న్యూ శివలయనగర్ లోని ముత్యాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముకుంద రావు ఆకుల రాజకుమార్ ప్రసాద్ నాయుడు డేవిడ్, గోపాల్, అంజన్యులు, మూర్తి, రాజు, రాకేష్, నందు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ కులగణన చారిత్రాత్మక నిర్ణయం

## ■ శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 23:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయం అని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను మొదలు పెట్టినందుకు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్, మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలిపారు. బేగంపేటలోని ప్రజా భవన్ లో జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి పాలన సాఫీగా సాగుతుందని,



రాష్ట్ర ప్రభుత్వం మలి విడత కులగణన కూడా వేగవంతం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలోనే కులగణన జరగడం గమనార్హం అని, తెలంగాణను ఆదర్శంగా తీసుకొని కేంద్రం సైతం కుల గణనపై ఆలోచించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలోని బీసీలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.

# అందరినీ ఆకట్టుకున్న చిన్నారులు వేసిన పెయింటింగ్స్




**నాగారం,ఫిబ్రవరి23,(నవభూమి న్యూస్):** కలలు 64 కానీ ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ కలిగి ఉండడం సహజం. చేసే పనిలో అంకితభావం ఉంటే కలకైనా.. కళాకారుని కైనా కీర్తి ఖ్యాతి దరి చేరతాయడంలో ఎలాంటి సందేహం లేదని రావులపల్లి అనిల్ చారి అన్నారు. ఆదివారం శాన్వి పెయింటింగ్ ఇన్స్టిట్యూట్ ను దమ్మాయిగూడలో పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు వాళ్లలో ఉన్నటువంటి కళా నైపుణ్యాన్ని గ్రహించడానికి ఒక చక్కటి కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు శివపార్వతుల చిత్రపటాన్ని పిల్లలకు వేయమని చెప్పగా పిల్లలు వాళ్ళు చేసే అటువంటి చిత్రలేఖలను చూసి ఈ చిన్న వయసులో పిల్లలు ఇంత చక్కటి చిత్రలేఖనం వేయడం అక్కడున్నటువంటి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న హెూతి బసవరాజ్, జనరల్ సెక్రెటరీ తెలంగాణ సోషల్ అండ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో ఉన్నటువంటి కళా నైపుణ్యాన్ని వారి తల్లిదండ్రులు గుర్తించి వారి అభివృద్ధికి పాటుపడాలని బాలా చారి లాంటివాళ్లు ఒక ఇన్స్టిట్యూట్ను పిల్లలకు చిత్ర లేకణం నేర్పించాలనే ఆలోచన ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ వారిని అభినందించారు.

# మాణిక్య నగర్- గార్డన్ బస్తీ
# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ■ బిజెపి నాయకులు భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి న్యూ మాణిక్య నగర్ లో రోడ్డు,డ్రైనేజీ,శానిటైజేషన్ ఎలక్ట్రిక్ పోల్స్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి కాలనీ లో ఉన్న సమస్యల ను అడిగి తెలుసుకున్నారు సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు గోపి కృష్ణమాచార్యులు, ప్రభాకరెడ్డి, చంద్రశేఖర్, శంకరాచారీ, జగన్,శ్రీకాంత్, రామకృష్ణ, ఆంజనేయులు, రామారావుఅరుణ్, ఈశ్వర్,శివ, హేమంత్తది తరులుపాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి గార్డెన్ కాలనీ లో రోడ్డు,డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి కాలనీ లో ఉన్న సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరి తదుపరి కాలనీ లో నూతనంగా ఎన్నికైన కాలనీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ





రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు ఉప్పల వేణుగోపాల్,నీరుడు రాజేష్,బోనాల అనిల్,పెద్దింటిసాయిలు ,నాగమని,సురేష్, మహేశ్వర్,సిద్దేశ్వర్, ప్రవీణ్,సందీప్, భరత్, బన్నీ, సన్నీ, సంజయ్, శ్రీకాంత్,భాస్కర్ రెడ్డి,ఉదయ్,సూర్య, శారదా, ధనలక్ష్మి, దివ్య, స్వాతి, గీత, సరస్వతి,వెంకట లక్ష్మి,స్రవంతి,హరిత,ఈశ్వర్,శివ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు

## ధ్వజస్తంభం శ్రీ గణపతి నవగ్రహాల పునఃప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని ఇందిరానగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ ఓంకారేశ్వర స్వామి గుడిలో త్రయాన్విక ప్రతిష్టాపనలో భాగంగా ధ్వజస్తంభం,నవగ్రహాలు,శ్రీ గణపతి,శ్రీ పార్వతి దేవి అమ్మవారి పునఃప్రతిష్టాలో పాల్గొన్నారు. అనంతరంపూర్ణహుతి,యజ్ఞంలో పాల్గొని శివరాధన చేశారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాటాడుతూధ్వజస్తంభ స్థాపనలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.శ్రీ శ్రీ ఓంకారేశ్వర స్వామి గుడిలో త్రయాన్విక పునఃప్రతిష్టాపనలో పాల్గొనడం నా అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి శివ,ఈశ్వర్ రావు,రాజ్ గోపాల్ రెడ్డి, దత్తాత్రేయ, సద్గురుజీ,దీపక్,లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, మూర్తి,శ్రీనివాస్,బుచ్చిరెడ్డి,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, షాకీర్,కృష్ణ యాదవ్, తాఫిక్,చోటు గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు







## ఎస్ఎల్ బీసీ ప్రమాద ఘటనపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

### సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి పలుమార్లు మాట్లాడారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి-** సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను కాపాడేందుకు రెండోరోజు నిర్విరామంగా కొనసాగిన సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు దగ్గరుండీ పర్యవేక్షించారు. ఇండియన్ ఆర్మీతో పాటు ఇండియన్ నేవీ కూడా రంగంలోకి దిగాయి. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఏజెన్సీలు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. కార్మికులను రక్షించేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు కొనసాగించాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. వాటర్ ఫ్లోటింగ్ సహాయక చర్యలకు ఆటంకంగా మారిందని, నిరంతరం నీటిని బయటకు తోడేయటంతో పాటు సొరంగంలోనికి ఆక్సిజన్ అందించే ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. టన్నెల్ లో కూలిన మట్టి దిబ్బలను తొలగించి ప్రమాదం జరిగిన చోటికి చేరుకునే ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు

## అంతర్జాతీయ ప్రమాణాలతో కోహెడ పండ్ల మార్కెట్ నిర్మాణం

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె సురేంద్రమోహన్ వెల్లడి
- నూతన మార్కెట్‌కి త్వరలోనే పరిపాలన అనుమతులు
- మార్కెట్ చైర్మన్ మధుసూదన్ రెడ్డితో కలిసి పండ్ల మార్కెట్ ప్రాంతం పరిశీలన
- బాటసింగారంలో పండ్ల మార్కెట్ క్రయవిక్రయాలపై ఆరా



**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 23 (నవభూమి ప్రతినిధి):** అంతర్జాతీయ ప్రమాణాలతో, అధునాతన హంగులతో కోహెడ పండ్ల మార్కెట్ నిర్మాణం చేపడతామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె సురేంద్రమోహన్ (ఐఏఎస్) వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తో కలిసి పండ్ల మార్కెట్ ప్రాంతం పరిశీలించారు. బాటసింగారంలో కొనసాగుతున్న పండ్ల మార్కెట్ క్రయవిక్రయాలను పరిశీలించి రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడుతూ కోహెడలో నిర్మించబోయే నూతన మార్కెట్‌కి త్వరలోనే పరిపాలన అనుమతులు మంజూరు చేస్తా అని అన్నారు. ఆసియా ఖండంలోని అత్యున్నత స్థాయి సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ముఖ్యమంత్రి





ఎనుముల రేవంత్ రెడ్డికి ఉన్నదని అన్నారు. త్వరలో సిఎం, మంత్రులతో సమీక్ష సమావేశం నిర్వహించి కోహెడ మార్కెట్ కి పరిపాలన అనుమతులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కొద్దిరోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం కూడా జరిపిస్తామని చెప్పారు. కోహెడ మార్కెట్లో పండ్లు, పాల ఉత్పత్తులు, డ్రై ఫ్రూట్స్, మాంసాహార ఉత్పత్తులు, పూలు వంటి ఉత్పత్తులకు అవకాశం ఉందన్నారు. దాదాపు 200 ఎకరాలలో రూ. 2900 కోట్లతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. ఇక్కడ మార్కెట్‌కి వచ్చే రైతులకు, వినియోగదారులకు, ఉత్పత్తుల అమ్ముకునే వర్తకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యున్నతస్థాయి సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉత్పత్తులను నిల్వ ఉంచేందుకు అత్యున్నత స్థాయి కోల్డ్ స్టోరేజిలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం నడుస్తున్న బాటసింగారం తాత్కాలిక పండ్ల మార్కెట్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని దానిని అధిగమించేందుకు కోహెడ మార్కెట్ ని త్వరలోనే అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు లక్ష్మణుడు, జాయింట్ డైరెక్టర్ మల్లేశం, జిల్లా మార్కెటింగ్ రిజిస్టర్ రియాజ్, కోహెడ మార్కెట్ కన్సల్టెంట్ ఉమామహేశ్వర రావు, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, మార్కెట్ సెక్రటరీ ఎల్ శ్రీనివాస్, పాలకవర్గసభ్యులు పాల్గొన్నారు

## యువత క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి
- నందివనపర్తిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- యువత శ్రేయస్సుకు రాజునాయక్ కృషి అభినందనీయం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 (నవభూమి ప్రతినిధి):** యువత క్రీడల్లో రాణిస్తూ క్రీడా స్ఫూర్తితో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సూచించారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ డాక్టర్ వర్త్యవత్ రాజు నాయక్ తన తల్లి జ్ఞాపకార్థం వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడా పోటీల్లో చురుకుగా పాల్గొనాలని, క్రీడల ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువతలో స్నేహభావం పెంపొందుతుందని చెప్పారు. చెడు వ్యసనాలకు, సావాసాలకు దూరంగా ఉంటూ యువత తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత యువత శ్రేయస్సు కోసం రాజునాయక్ చేస్తున్న కృషి అభినందనీయం





అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, యువజన విభాగం నాయకులు జేర్కొని రాజు, మడపు శివసాయి, ఖాజా, రాజేష్ గౌడ్, కరుణాకర్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, బంటి యూత్ సభ్యులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కారుణ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని సుచిత్ర,కొంపల్లిలో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కారుణ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి,హాస్పిటల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.నియోజవర్గం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ఆధునిక పరికరాలతో నూతన హాస్పిటల్ ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు..ఈ కార్యక్రమంలో కారుణ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్.కె మణిరత్నం,డైరెక్టర్లు వై.రాజు రెడ్డి,వినోద్ రెడ్డి,రంజిత్ రెడ్డి,బాలప్ప,ఎల్లప్ప,బాలమల్లేష్,అంజయ్య,రాములు,బుచ్చి రెడ్డి,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ యాదవ్ షాకీర్,చోటు గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# కాశీ విశ్వేశ్వర స్వామి పునః ప్రతిష్టలో పాల్గొన్న పిసిసి కార్యదర్శి సోంటి పున్నారెడ్డి







**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో లేని నగర్ లో శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి వారి పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు , కాలనీవాసులు పాల్గొన్నారు.

# నూతన పదవీ ప్రమాణ స్వీకారోత్సవం

- వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చీఫ్ గెస్ట్ గంప నాగేశ్వరరావు
- వాసవి క్లబ్బుకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తాను
- నూతన అధ్యక్షునిగా సరాబు అంజిబాబు ప్రమాణ స్వీకారం






**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి:-**వాసవి క్లబ్ మనసురాబాద్ సహారా ఎస్టేట్లో నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం 11వ ఇన్స్టాలేషన్ షేర్మని కార్యక్రమం నిర్వహించారు గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ మనసురాబాద్ వాసవి క్లబ్ సభ్యులకు ఇక్కడికి వచ్చేసిన వారికి సమాజంలో తల్లిదండ్రులు మంచి హితబోధ చేసినచో వారి కుటుంబం బాగుపడుతుంది అదేవిధంగా వారి ఇల్లు చక్కదిద్దుకుంటే గ్రామం బాగుపడుతుంది అదే ధోరణిలో దేశం బాగుపడుతుంది ఇక్కడ ఉన్న వారందరూ కూడా వాసవి క్లబ్ లో సభ్యులుగా చేరండి సమాజం గురించి ఆలోచన చేయండి సంపాదనలో ఒక శాతం సమాజ సేవకు ఉపయోగించండి అని హితబోధ చేశాడు

సభ అధ్యక్షులుగా మొరిశెట్టి సంతోష్ కుమార్

పలువురు వక్తలు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 2025

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ చాలా గొప్పగా చేసుకోగలిగాము 1961లో 11 మందితో ప్రారంభోత్సవం జరిగింది లక్ష మంది వరకు ఎదిగాము 32 జిల్లాలు వాసవి క్లబ్ లను ఏర్పాటు చేశాము మన భాగ్యనగరంలో మొదటగా స్థాపించాము దేశం మొత్తం ఇప్పుడు ఆవిర్భవించింది. 1500 కొత్త క్లబ్లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నాము, తెలంగాణ వ్యాప్తంగా 50 లక్షల జనాభా ఉన్నాము,ఎన్నారై క్లబ్బులను ఏర్పాటు చేయాలని మా వాసవి క్లబ్ ఆలోచన నూతన కమిటీ సెక్రటరీ గోపి వైస్ ప్రెసిడెంట్ బండారి అశోక్ కుమార్ దాచేపల్లి రాజు మర్యాల శ్రీనివాస్ రేపాల గోవిందు మల్లికార్జున రావు సరాబు వెంకటేశం విట్ట దూరయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

- వేములవాడ రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఇన్ చార్జీ విశ్వనాథన్,మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వం విఫ్, ఎమ్మెల్యే అది శ్రీనివాస్ తదితరులు







**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి, భీమారం వేములవాడ అర్బన్ మండలాల్లో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఏఐసీసీకార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి విశ్వనాథన్ ముఖ్య అతిథిగా,రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్,వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి వేములవాడ నియోజకవర్గ పర్యటనకు విచ్చేసినఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి సెక్రటరీ విశ్వనాథన్ ,ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డిభూపతిరెడ్డిదితరులు.పాల్గొన్నారు.

# టీజీకాబ్ వైస్ చైర్మన్ సత్తయ్యను కలిసిన వింటేజ్ హెూమ్స్ కాలనీ ప్రతినిధులు

**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 23 (నవభూమి ప్రతినిధి):-**తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, హైదారాబాద్ డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యను తుర్కయంజాల్ వింటేజ్ హెూమ్స్ కాలనీ ప్రతినిధులు ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. డీసీసీబీ, సహకార సంఘాల పదవీకాలాన్ని 6 నెలలు పొడిగించిన సందర్భంగా ఆయన్ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, కాలనీ సభ్యులు నర్సింహా రెడ్డి, అశోక్, బిక్షం స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## భారత పరిరక్షణ సభకు ఎమ్మెల్సీ రాజ్‌ను ఆహ్వానించిన దళిత సంఘాల ఐక్య చరణ్ కమిటీ ప్రజాసంఘాలు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)**దళిత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న భారత రాజ్యాంగాన్ని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రత్యేక పాఠ్యాంశాలుగా చేర్చాలని డిమాండ్ తో జరుగుతున్న నిత్య పూలమాల కార్యక్రమం 300 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తేదీ 01-03-2025 శనివారం రోజున ఉదయం 11:00 గంటలకు డా, బి ఆర్ అంబేద్కర్, డా, బాబు జగ్జీవన్ రాం భవన్ సూరారంలో జరిగే భారత రాజ్యాంగ పరిరక్షణ సభకి హాజరు కావాలని లిడా? అవిజే జేమ్స్ అశోక్ అమర్ బాబు, ఐలయ్య, జీజే రత్నం, యాదగిరిలి గారు ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది

## ఉద్యమ నేత జాతీయ బిసి అధ్యక్షులుగా గూడ ఐలయ్య గౌడ్‌కు నియామక ప్రతం అందజేత

### అందించిన జాతీయ చైర్మన్ జేబి రాజు




ALL INDIA RASTRA DALIT SENA

APPOINTMENT ORDER

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రజా ఉద్యమ నేత సామాజిక కార్యకర్త వామపక్ష ఉద్యమ కార్యకర్త ప్రజా సేవకుడుసమసమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటం చేసిన కార్మికుల హక్కుల కోసంపేద ప్రజల పక్షాన నిలబడి రోటి కపడా మఖాన్ నినాదంతో పేదల కోసం పోరాటంలో జైలు కెళ్ళి జైలు జీవితం గడిపిన ఉద్యమ నేత తెలంగాణ సాధనలో పోరాటం నిర్వహించిన గూడ ఐలయ్య గౌడ్ ని జాతీయ ఓ బి సి అఖిలభారత అధ్యక్షునిగా రాష్ట్రీయ దళిత సేన వ్యవస్థాపక చైర్మన్ రిటైర్ ఐఏఎస్ జేబీ రాజు నియమించారు ఈ సందర్భంగా గూడఐలయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలోని కుల గణన జరిపి కులాల వారీగా అధికారం దక్కాలని ఎస్సీ వర్గీకరణ బీసీ జనాభా రిజర్వేషన్ ప్రకటించిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి ఐ ఎన్‌టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజశీను జాతీయ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు భూదాల అమర్ బాబు రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు జేమ్స్ ప్రధాన కార్యదర్శి వై రాజు గారు దళిత ఐక్యవేదిక ఎన్ వై అశోక్ గారు జై భీమ్ సేన కన్వీనర్ ఆంజనేయులు మాజీ కౌన్సిలర్ మహిళా నాయకురాలు గూడవరమ్మ కాంగ్రెస్ నాయకులు ఏం జనార్ధన్‌లో తదితరులు అభినందించారు

## నందీశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 (నవభూమి ప్రతినిధి):** నందివనపర్తి గ్రామంలోని నందీశ్వర ఆలయం, సిద్దేశ్వర ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 26వ తేదిన శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు. ఈ ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి కాంగ్రెస్ నాయకులు ఆహ్వానం పలికారు. యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ రెడ్డి ట్రస్ట్ ఛైర్మెన్ బీలకంటి చంద్ర శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నర్రె భాషలు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆదివారం నరగంలోని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అంగరంగ వైభవంగా నిర్వహించే ఉత్సవాలకు తప్పక హాజరు కావాలని ఆయన్ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాళ్ళ జంగయ్య, పోచారం మహేందర్ రెడ్డి, కొండాపురం పాండు, బర్ల మల్లేష్, పంది సుధాకర్, యంజాల అంజయ్య, ముచర్ల వెంకట రమణ, నూకం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ శ్రీరాం దేవ్ మార్బుల్ అండ్ గ్రానైట్‌లో అగ్నిప్రమాదం




**కుత్బుల్లాపూర్: -నవభూమి:** సూరారం ఆర్జి శ్రీ రాందేవ్ మార్బుల్ అండ్ గ్రానైట్స్ మెయిన్ రోడ్ అభి ఇంజనీరింగ్ గోడౌన్ లో బస్సు అగ్నిప్రమాదం, సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పారు ప్రమాదం తప్పింది.





## వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్-నవభూమి:** ఎల్లమ్మ బండ వాల్మీకి విగ్రహ ప్రతిష్ట సంగం నాయకుడు బోయ కిషన్ ఆహ్వానం మేరకు పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు



## సంత్ సేవాలాల్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి







**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 23 (నవభూమి ప్రతినిధి):** సంత్ సేవాలాల్ జీవితాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ లో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ఆయన రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డితో కలిసి పాల్గొని ప్రసంగించారు. ప్రజా సంక్షేమం కోసం సేవాలాల్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్లపల్లి దన్ రాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లు కోషిక ఐలయ్య, కాకుమాను సునీల్, కళ్యాణ్ నాయక్, నాయకులు ముత్యాల రాజశేఖర్, బొక్క వంశీధర్ రెడ్డి, మంగ్లా నాయక్, శ్రీనివాస్ నాయక్, రమేష్ నాయక్, బంజారా సోదర సోదరీ మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 (నవభూమి ప్రతినిధి):** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సూచించారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఆదివారం మాజీ ఎంపీపీ మంచిరెడ్డి వెంకటప్రతాప్‌రెడ్డి సహకారంతో నాయిని వెంకటేశ్వర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది కంటి సమస్యలతో పాటు పలు రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి కోసం ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, సంఘసంస్కర్తలను అభినందించారు. ఉచిత వైద్య శిబిరాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్య సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రశాంత్ కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీపీ కృపేష్, బీఆర్ఎస్ నాయకులు నర్సింహ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ అదుపు తప్పి కారును ఢీకొనడంతో డ్రైవర్ మృతి: మరొకరికి గాయాలు




**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)** వేగంగా వస్తున్న టిప్పర్ అదుపు తప్పి కారును ఢీకొనడంతో డ్రైవర్ మృతి చేందగా,,మరోకరు తీవ్రంగా గాయపడిన సంఘటన దుండిగల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భౌరంపేట్ పార్కు వద్ద వేగంగా వస్తున్న టిప్పర్ కారును ఢీకొనడంతో కారు నుజ్జు నుజ్జు కాగా, అందులో డ్రైవర్ దునియాలనాగవంశీ (22) మృతి చెందగా, మరో యువకుడు చిత్తురు వెంకట కృష్ణ (32)తీవ్రంగా గాయపడ్డాడు. మృతి చెందిన డ్రైవర్ మృత దేహం ను పోస్టు మార్టం కోసం తరలించగా, గాయపడిన మరో యువకుడు గాయపడగా, చికిత్స కోసం మల్లారెడ్డి హాస్పిటల్ కు తరలించారు. ఈ కేసును దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కారుణ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి పైప్ లైన్ రోడ్ లో మణిరత్నం నూతనంగా ఏర్పాటు చేసిన కారుణ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కారుణ్య హాస్పిటల్ ని ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. తదితరులు

## సంత్ సేవాలాల్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 23 (నవభూమి ప్రతినిధి):**-సంత్ సేవాలాల్ జీవితాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ లో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ఆయన రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డితో కలిసి పాల్గొని ప్రసంగించారు. ప్రజా సంక్షేమం కోసం సేవాలాల్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్లపల్లి దన్ రాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లు కోషిక ఐలయ్య, కాకుమాను సునీల్, కళ్యాణ్ నాయక్, నాయకులు ముత్యాల రాజశేఖర్, బొక్క వంశీధర్ రెడ్డి, మంగ్లా నాయక్, శ్రీనివాస్ నాయక్, రమేష్ నాయక్, బంజారా సోదర సోదరీ మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఐసీ బిజినెస్ పార్క్‌లో సైక్లోథాన్ సైకిల్ మారథాన్





**కాప్రా,ఫిబ్రవరి23,(నవభూమి న్యూస్):** కుషాయిగూడలోని ఎన్ఎస్ఐసీ బిజినెస్ పార్క్ లో గెయిల్ ఆధ్వర్యంలో సైక్లోథాన్ సైకిల్ మారథాన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గెయిల్ చీఫ్ జనరల్ మేనేజర్ దేవకాంత్ సిన్హా హాజరయ్యారు. ఈ సైకిల్ ర్యాలీ అయిదు కిలోమీటర్లు సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సైకిల్ యాత్ర ఆయిల్ కన్జర్వేషన్ కోసం చేస్తున్నామని, ప్రతీ ఒక్కరూ భవిష్యత్ తరాల కోసం గ్యాస్, ఆయిల్ తదితర ఇంధనాలను ను ఆదా చేయాలని కోరారు. ఈ సైక్లోథాన్ లో పెద్ద ఎత్తున గెయిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ ఎంక్లేవ్ అభివృద్ధికి సహకరించిన నాయకులకు ఘన సన్మానం




**నాగారం,ఫిబ్రవరి23,(నవభూమి న్యూస్):**-నాగారం మున్సిపల్ పరిధి 5వ వార్డు లోని ప్రభాకర్ ఎంక్లేవ్ లో కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినందుకు కాలనీ వాసులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మాజీ ఛైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి,మాజీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, స్థానిక మాజీ కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంత్ రెడ్డి, అన్నంరాజు సుమిత్ర సురేష్,కాలనీ ముఖాద్వారా దాతలు మాధవరావు,ప్రభాకర్ రెడ్డి లు తోపాటు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కె వి ఎస్ కే ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ విజయ్,సెక్రటరీ జగన్, ట్రెజరర్ నవీన్, సలహాదారులు సదాశివశర్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఖమ్మం నవభూమి ఫిబ్రవరి 23:** దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలు మార్చి 10 నుంచి 12 వరకు -వేములవాడలో జరగనున్నాయని వాటిని జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్కుమార్ కోరారు. ఈ సమావేశాల్లో దళిత హక్కులపై చర్చించి పోరాట కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో దళిత హక్కుల పోరాట సమితి సమావేశం జిల్లా కన్వీనర్ వెంగళ ఆనందరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో -మారుపాక అనిల్కుమార్ మాట్లాడుతూ 2014 నుంచి ఇప్పటి వరకు బడ్జెట్లో దళితులకు కేటాయిస్తున్న అంకెల్లో మార్పులు వస్తున్నాయి కాని అమలుకు మాత్రం నోచుకోవడం లేదన్నారు

## నారీ న్యాయ్ కార్యక్రమానికి తరలిరావాలి

### శేరిలింగంపల్లి అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ గౌడ్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 23:** గాంధీభవన్ లో జరిగే నారీ న్యాయ్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి మహిళా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు తరలిరావాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ గౌడ్ కోరారు. 24వ తేదీ ఉదయం 10 గంటలకు గాంధీభవన్ లో ప్రారంభమయ్యే నారీ న్యాయ్ కార్యక్రమానికి జాతీయ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. మహిళ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మొగలి సునీత రావు పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ ఆదేశానుసారం ఉదయం పది గంటలకు గాంధీ భవన్ కు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ తమ కమిటీలకు నిర్దేశించిన సమయానికి చేరుకోవాలని చంద్రిక ప్రసాద్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మేడ్చల్ జిల్లా ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులుగా కంచర్ల చంద్రయ్య గౌడ్




**మేడ్చల్ -ఫిబ్రవరి 23:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యాయులుగా కంచర్ల చంద్రయ్య గౌడ్ ను నియమించారు. ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ చేతులు మీదిగా నియామకం ప్రతాన్ని చంద్రయ్యగౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా చంద్రయ్యగౌడ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో అన్నమయ్య కీర్తనలు

### - సంకీర్తనార్చన చేసిన పద్మశ్రీ శోభారాజు

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 23:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్సవం సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ శోభారాజు తమ శిష్య బృందంతో కలిసి అన్నమయ్య విరచిత నరసింహ స్వామి వారి సంకీర్తనలు ఆలపించారు. నమామ్యహం మానవసింహం, ఫాలనేత్రానల, అంబుజాక్ష నమో, రావమ్మా మహాలక్ష్మీ, విష్ణుడొక్కడే విశ్వాత్మకుడు మొదలగు బహుళ ప్రాచుర్యం పొందిన అన్నమాచార్య కీర్తనలను సుమధురంగా ఆలపించారు. అన్నమాచార్య భావనా వాహిని విద్యార్థులు సాందీప్, చైత్ర, సాయి రన్విత, సహస్ర గాత్ర సహకారం అందించగా, అభిరామ్ కీ బోర్డ్, రాజేశ్వరరావు తబలా, బివి రమణ మూర్తి డ్రమ్స్, అరుణ్ వాద్య సహకారం అందించారు. ఈ సంకీర్తనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమం ఆనంతరం శోభారాజుని ఆలయ ప్రముఖులు సగౌరవంగా సత్కరించారు.



## కాంగ్రెస్ పార్టీ ఆఫీసును ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి





**తల్లాడ, నవభూమి, ఫిబ్రవరి 23:** తల్లాడ గ్రామంలో కొత్తగూడెం రోడ్డులో కాంగ్రెస్ పార్టీ ఆఫీసును ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టారాగమై దయానంద్. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు రెండు కళ్ళు సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి, జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని తెలియజేసి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవాలని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో తల్లాడ గ్రామం మరియు తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిన్నపాక శివాలయ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి





**తల్లాడ, నవభూమి, ఫిబ్రవరి 23:** తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో శ్రీశ్రీశ్రీ సోమలింగేశ్వర స్వామి వారి దేవాలయ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి.డాక్టర్ మట్టా దయానంద్ దయానంద్, విజయకుమార్ పాత పినపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం శీను ఎమ్మెల్యేను శాలువా తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పిన్నపాక గ్రామ పెద్దలు, భక్త బృందం తదితరులు పాల్గొనడం జరిగింది

## నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ చైర్మన్ నందు నాయక్ ఆధ్వర్యంలో
## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవ్ లాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** సంత్ సేవ్ లాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు సరూర్నగర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా బజార సాంస్కృతిక సాంప్రదాయం తో కలకారులకతో నిర్వహించారు ముఖ్య అతిధి గా విచ్చేసిన అడిషనల్ డి. సి. పి రాందాస్ తెజవత్ మాట్లాడుతూ సంత్ సేవ్ లాల్ మహారాజ్ స్ఫూర్తి ని నేటి యువతరం ఆదర్శం గా తీసుకొని ముందుకు వేళల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అలానే రాబోయే యువతకు సంత్ సేవ్ లాల్ మహారాజ్ చరిత్ర ని తీసుకోవాలి అని అన్నారు అలాగే బంజార ప్రజానీకం రాజకియం గా ఆర్థికంగా బలంగా స్థిరపడే ల తయారు అవ్వాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో ఎ. సి పి. వెంకన్న, మద్దిమడుగు ఆంజనేయ స్వామి పీఠాదీపతి, మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మన్ ఉప్పల్ వెంకటేష్, దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ జాదవ్ రాజ్ కుమార్, డా. సీతారాం నాయక్, వెంకట్ బంజార, వెంకట్ నాయక్, సిరి నాయక్ మరియు బంజార విద్యార్థులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలు

- మార్చి 1న నాల్గవ మహాసభలు
- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు




**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 23 :** మార్చి 1న ఖమ్మం నగరం అల్లిపురం కొత్తగూడెంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయు లు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం సత్తుపల్లి లో నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల తో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగపడే సంక్షేమ బోర్డుకు బడ్జెట్లో 1000 కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రతి కార్మికుడు సంక్షేమ బోర్డులో 110 రూపాయలు కట్టి నమోదు చేసుకున్న ధనము నుండి 1000 కోట్ల రూపాయలను కాళేశ్వరం ప్రాజెక్టులకు తరలించారన్నారు. వాటిని మరలా సంక్షేమ బోర్డులో జమ చేయమని ఏఐటీయూసీ ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసిన గత ప్రభుత్వ పెద్దలు పెడ చెవిన పెట్టారన్నారు. 1996వ సంవత్సరంలో అప్పటి ఏఐటీయూసీ నాయకులు కేంద్ర హెూం శాఖ మంత్రి ఇంద్రజిప్త గుప్తా, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చతురానన్ మిశ్రా, పార్లమెంటు సభ్యులు గురుదాస్ దాస్ గుప్తల పోరాట ఫలితంగా భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. 1996లో పశ్చిమబెంగాల్, త్రిపుర , కేరళ, తమిళనాడు, రాష్ట్రాలలో అమల్లోకి రాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2009లో సంక్షేమ బోర్డు ఏర్పడిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు కార్మికుల సంక్షేమం కొరకు ఆ బోర్డు పనిచేస్తుందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 18 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు అందులో సభ్యులుగా చేరారన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనునిత్యం పోరాటాలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగానే మార్చి 1వ తేదీన ఖమ్మం నగరంలోని కొత్తగూడెం గ్రామంలో జరిగే తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాలుగవ జిల్లా మహాసభలు జరుగుతున్నాయన్నారు. జయప్రదం చేయవలసిందిగా భవన నిర్మాణ కార్మికులను ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదే లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ , జిల్లా నాయకుడు తడికమల్ల యోబు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

- విలేకరుల సమావేశంలో గోడు వెళ్లబోసుకున్న బాధితులు




**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 23 :** తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి బంధువులకు కౌలుకి ఇస్తే అడ్డదారిలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయించారని ఖమ్మం రూరల్ మండలం ఆర్ఎంపిల గ్రామానికి చెందిన పావురాల కృష్ణ, భార్య శ్రీదేవి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆరెంపల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 169/ఇ/5 లో గల 1:26 ఎకరాల భూమిని తండ్రి వారసత్వంగా పొందానని తెలిపాడు. అట్టి భూమిని బంధువులైన బొడ్డు వెంకమ్మ ఆమె కొడుకు నాగేశ్వరావులకు కౌలుకి ఇచ్చామన్నారు. మేము జీవనోపాధికై వెళ్లి పాల్వంచలో ఉంటున్నామన్నారు. అదే అదునుగా చూసి 18 కుంటల భూమిని బొడ్డు వెంకమ్మ అక్రమ పద్దతిలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మిగతా 1:08 కుంటల భూమిని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారి జాడా దుర్గాప్రసాద్ కు ఖమ్మం రూరల్ తహసీల్దార్, ఆర్ఐ ఫిబ్రవరి 6, 2025న రాత్రికి రాత్రే ఉన్న సర్వే నెంబర్ కు బై నెంబర్ తో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఈ వ్యవహారం ముందే తెలిసి కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్స్ ను తీసుకువచ్చి తహశీల్దార్, ఆర్ఐ లకు వాట్సాప్ ద్వారా, స్వయంగా ఇచ్చినా రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన తీరును తహసీల్దార్ ను అడిగిన సందర్భంలో పరుష పదజాలంతో దూషించాడని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేసి కోర్టు ఆదేశాలను పాటించని ఖమ్మం రూరల్ తహసిల్దార్ పై చర్యలు తీసుకొని మా భూమిని మాకు అప్పగించాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో పావురాల శ్రీనివాస్, పావురాల నాగమణి, పావురాల రమేష్ పాల్గొన్నారు.